మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన వారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నియోజకవర్గానికి ఓ ప్రత్యేక అధికారినీ నియమించడం జరుగుతు ందని, ఆ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలనీ ,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు చూడాల న్నారు. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిర మ్మ ఇండ్లను అర్హులందరికీ వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు .అనంతరం భూ భారతి పై అధికారులతో కలెక్టర్ చర్చించారు. యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆర్. డి. ఓ. రాంచందర్ నాయక్, పాల్గొన్నారు.

# పనులు వేగవంతం చేయాలి

- ఉదండపూర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు చేపట్టిన పునరావాస కేంద్రం పనులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమీక్షించిన కలెక్టర్
- ఎండ తీవ్రతలో సుమారు మూడు గంటల పాటు కాలి నడకన అధికారులతో పునరావాస కాలనీలో పనుల ప్రగతి పరిశీలన
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**జడ్చర్ల, మేజర్‌న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురైన నిర్వాసితులకు పునరావాస కేంద్రంలో మౌలిక సదుపాయాల పనులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.గ్రామాల వారీగా పునరావాస కేంద్రం లో మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్ల మండలం దేవుని గుట్ట తండా వద్ద రేగడి పట్టి తండా,చిన్న గుట్ట తండా ,వల్లూరు, ఉదండ పూర్,తుమ్మల కుంట తండా,ఒంటి గుడిసె తండా ముంపు గ్రామాల నిర్వాసితులకు లోకేషన్ 1,2 ప్రాంతాల్లో చేపట్టిన పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి.ఓ, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ లతో కలిసి సుమారు మూడు గంటల పాటు కాలినడకన ఎండ తీవ్రతను లెక్క చేయకుండా పునరావాస కేంద్రంలో కలెక్టర్ స్వయంగా పనుల ప్రగతిని పరిశీలించి సమీక్షించారు.పునరావాస కేంద్రం లోకేషన్ 1లో రేగడి పట్టి తండా,చిన్న గుట్ట తండా ముంపు గ్రామాల నిర్వాసితులకు 151 ప్లాట్ లలో చేపట్టిన మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా పైపు లైన్,ట్యాంక్ ల నిర్మాణ పనులు,డ్రైన్స్,విద్యుత్ పనులు పూర్తి చేయడం జరిగినట్లు అధికారులు వివరించారు.





మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

### - కలెక్టర్ బి.యం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** కేటిదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను, నమూనా ఇండ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని లబ్ధిదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల జాబితా పరిశీలించి, వారు వాస్తవంగా అర్హులేనా అనే విషయాన్ని ఖచ్చితంగా నిర్ధారించాలని ఎంపీడీఓను సూచించారు. అర్హతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ధరూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాల నిర్మాణపు పనుల పురోగతిని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పరిశీలించారు. ఈ మోడల్ గృహం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఎంపీడీఓ కృష్ణ మోహన్,మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు రమేష్ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో లేని టౌన్ ప్లానింగ్ అధికారి..!

- వారానికి ఒకరోజు రావడంతో..! ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఎప్పుడు చూసినా ఖాళీ కుర్చీ దర్శనం
- పట్టించుకోని ఉన్నతాధికారులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారి నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ వారానికి ఒకరోజు కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయానికి రావడంతో ఇక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బందులు తప్పవని చెప్పవచ్చు. కొత్తగా ఇంటి నిర్మాణాలు చేపట్టే పట్టణ ప్రజలకు టౌన్ ప్లానింగ్ అధికారి అందుబాటులో లేకపోవడంతో తమ ఇంటి నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు, ఎప్పుడు కార్యాలయానికి వెళ్లిన ఖాళీ కుర్చీ దర్శనమిస్తుందని వారానికి ఒకరోజు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు పేర్కొంటున్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్లాట్లకు ఇటీవల ఎల్ఆర్ఎస్ కట్టుకోవడానికి ఫీజు గడువు ఇవ్వడంతో పట్టణ ప్రజలు తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకుంటున్నారు, ఇంటి నిర్మాణాలు చేపట్టే కొంతమందికి ఎల్ఆర్ఎస్ పూర్తిస్థాయిలో కట్టుకున్నప్పటికీ ప్రొసీడింగ్ కోసం ఎల్ వన్, ఎల్ టు, సంబంధిత అధికారులు ప్రాసెస్ చేసినప్పటికీ

మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలను ప్రజలకు గుర్తు చేయాలి

### - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీ రక్షణ కవచంలా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీని నిందిస్తే బిజెపి పార్టీకి నొప్పి పుడుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు మంగళవారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మండల రజతోత్సవం సమావేశం పార్టీ అధ్యక్షుడు బి బాలరాజు అధ్యక్షతన జరిగిన సన్నాక సమావేశం నికి ఆయన హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్ లో జరగబోయే బహిరంగ సభకు మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీ చీకటి స్నేహం చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం విఘాతం కలిగిస్తుందని రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ అండగా నిలబడుతుందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలను టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు గుర్తు చేయాలని తెలిపారు టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్న మన నమ్మకాన్ని ప్రజలకు కల్పించాలని కోరారు గత టిఆర్ఎస్ పాలనలోపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90% పూర్తయిందని పాలమూరు ముద్దుబిడ్డను అనే చెప్పుకునే రేవంత్ రెడ్డి కేవలం 600 కోట్లు ఖర్చు పెడితే 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మార్కెట్ యార్డ్ ఏర్పాటలో నిబంధనలు పాటించకుండా కాంగ్రెస్ పార్టీ ఆర్భాటం చేస్తుందని అన్నారు మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలంటే ప్రాథమిక నోటిఫికేషన్ ఇస్తారు దాన్ని తర్వాత తుది నోటిఫికేషన్ తర్వాత గెజిట్ వస్తుందని ఈ నిబంధనలు పాటించకుండా ప్రజలను మభ్య పెట్టడానికి శంకుస్థాపన చేశారని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందని కరెంటు కోతలు సాగునీరు పంటలు ఎండిపోతున్నాయి అని రైతులకు రుణమాఫీ లేదని రైతు భరోసా లేదని రైతు బీమా ఇవ్వలేదని యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు లేవని మహిళలకు 2500 లేవని తులం బంగారు

మిగతా 2లో

## పనులు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రం నిర్మాణం చేయనున్న స్థలం పరిశీలించారు.మిగిలిన పనులు వెంటనే పూర్తి చేసి నిర్వాసితులకు ప్లాట్ లు కేటాయింపు చేయడానికి సిద్ధం చేయాలని అన్నారు. పునరావాస కేంద్రం లోకేషన్ 2 లో వల్లూరు, ఉదండ పూర్,తుమ్మల కుంట తండా,ఒంటి గుడిసె తండా, శామగడ్డ తండా ముంపు గ్రామాల నిర్వాసితులకు చేపట్టిన పనుల ప్రగతి పరిశీలించారు పనులు పురోగతి లో వాటిని సమీక్షించారు. పనుల ప్రగతి ప్రతి వారం కలెక్టర్ కార్యాలయం లో సంబధిత అధికారులతో నిర్వహించే సమావేశాల్లో సమీక్షించి పనుల ప్రగతి ఎంత వరకు చేశారు.చేయ వలసిన పనులు గురించి క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో అధికారులతో సమీక్షిస్తూ పనుల ప్రగతి లో మందగతి లో ఉంటే అధికారులను మందలించి సూచనలు ఇస్తూ పనులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి వేసవి లో పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిర్వాసితుల సమస్యలు విని పరిష్కారం చేస్తానని సూచించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,స్పెషల్ కలెక్టర్ మధుసూదన్,అర్.డి. ఓ.నవీన్, ఇరిగేషన్ ఎస్. ఈ.చక్ర ధరం,మిషన్ భగీరథ ఎస్. ఈ.జగన్మోహన్,సర్వే లాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు,ఇరిగేషన్ ఈ ఈ లు జె.రమేష్, ఉదయ్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ.పుల్లారావు. ,మౌలిక విధ్య సదుపాయాల సంస్థ ఈ ఈ రాం చందర్,జడ్చర్ల తహశీల్దార్ నర్సింగ రావు,డి.ఈ.లు, ఏ.ఈ.లు తదితరులు ఉన్నారు.

## అందుబాటులో లేని టౌన్ ప్లానింగ్ అధికారి..!

(మొదటిపేజీ తరువాయి)

ఎల్‌త్రీకి వెళ్లాల్సిన ఫైల్ మళ్లీ ఎల్‌వన్‌కు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, మళ్లీఎల్‌వన్‌లో సంబంధిత అధికారి ఫైల్ ను ఓపెన్ చేసినప్పటికీ ఆ ఫైల్ ఓపెన్ కాకపోవడంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు, ఎల్ వన్, ఎల్ టు ప్రాసెస్ చేసేటప్పుడు అందులో ఉన్న రిమార్కును తీసివేకపోవడంతోనే ఆ ఫైల్ ఎక్కడ కనిపించడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు, అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు,ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగిన వారి నుండి ఎలాంటి సమాధానం రావడంలేదని ప్రజలు వాపోతున్నారు, సైట్‌లో ఎల్‌ఆర్‌ఎస్ కట్టుకునే ముందు చూపించిన ఫైలు ఎల్‌ఆర్‌ఎస్ కట్టిన తర్వాత ఆ ఫైల్ కనిపించకపోవడంతో అధికారులను అడిగిన తమకేమీ తెలియదని సమాధానం చెపుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారిని నియమించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు గుర్తు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

లేదని రైతు కూలీలకు ?12,000 లేవని విమర్శించారు రియల్ ఎస్టేట్ కుదేలు అయిందని భూముల ధరలు సగానికి పడిపోయారని జీవనాధారం కోల్పోయి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మధ్య వార్తలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీసేందుకు మాజీ ముఖ్యమంత్రిచంద్రశేఖర రావు రజితోత్సవ సభను సంకల్పించారని లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతి గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని గులాబీ జెండా ఆవిష్కరణ చేసి సమావేశానికి బయలుదేరాలని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తిరుపతయా యాదవ్ చంద్రశేఖర్ తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎండి మతిన్ సయ్యద్ జమీల్ సునీల్ వాల్మీకి రాజేష్ గౌడ్ టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

## ఈ నెల16న ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు, ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556 లో సంప్రదించాలన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ,రెవిన్యూ దరఖాస్తులను ఆన్లైన్‌లో పరిశీలించి, సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల, ఆదాయ, ఓబీసీ,రెసిడెన్స్ సర్టిఫికెట్లు జారీ కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తు,ప్రతి సమస్య ప్రజల భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందని, సమయానికి స్పందించి, ప్రజలకు సరైన సమయంలో సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించిన కలెక్టర్, అన్ని రికార్డులు సముచితంగా భద్రపరిచిన విధానాన్ని పరిశీలించి,పత్రాలు పద్ధతిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ భూపాల్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ మంగమ్మ,ఆర్.ఐ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి గుట్టల తవ్వకాలను నిలిపివేయాలని తహసిల్దార్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట గ్రామంలో ఉన్న రామగిరి దేవాలయ భూములకు సంబంధించిన గుట్టలను కొంతమంది కాంట్రాక్టర్లు అక్రమంగా తవ్వకాలు చేపట్టారు. గ్రామ ప్రజలు మంగళవారం బిజెపి నేత తల్లోజు ఆచారిదృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన కార్యకర్తలతో కలిసి తవ్వకాలు చేపట్టిన రామగిరి దేవాలయ గుట్టలను పరిశీలించారు. దేవాలయం భూములకు సంబంధించిన గుట్టలో తవ్వకాలు నిలిపి వెయ్యాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసిల్దార్ ఇబ్రహీం, సిఐ నాగార్జున, గ్రామపంచాయతీ కార్యదర్శి లకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ దేవాలయ గుట్టలను కొంతమంది అక్రమంగా తవ్వి సొమ్ము చేసుకుంటున్నారని అది తెలిసిన ఎమ్మెల్యే చూసి చూడనట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు, గుట్టల తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని లేనియెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, బండేలా రామచంద్ర రెడ్డి, నరెడ్ల శేఖర్ రెడ్డి, నరసింహ, శ్యాంసుందర్, శ్రీశైలం, సురేందర్ గౌడ్, నరేష్ చారి, తదితరులు ఉన్నారు.

# నేడు పెద్దమందడి మండలంలో ఎమ్మెల్యే మెఘా రెడ్డి పర్యటన

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి**

**- ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే**





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలో బుధవారం ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి పర్యటించనున్నారని వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కపు రామకృష్ణారెడ్డి తెలిపారు ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటగా ఉదయం 9:30 అమ్మపల్లి 10:30 అల్వాల 11:00 మనీగిల్ల 11:30జగత్ పల్లి అల్వాల్ 12.చిన్న మందడి 12.30 దొడగుంటపల్లి వీరాయిపల్లి 1 గంటకు భోజనం 1.40 కి జంగామపల్లి లో మొదలగు కార్యక్రమాలు ప్రారంభించడానికి హాజరుకానున్నారని కావున పెద్దమందడి మండలం లోని మాజీ ఎంపిపి లు మాజీ ఎంపిటిసి లు మాజీ సర్పంచ్లు వార్డు మెంబర్లు అదేవిధంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు యువకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిసిన అచ్చంపేట ఆర్‌ఎంపి డాక్టర్లు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఆర్‌ఎంపి డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను కలసి పరామర్శించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని కోరారు. అనంతరం ఆర్‌ఎంపి డాక్టర్లతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మీ వంతు కృషి చేయాలని ఆర్‌ఎంపీలకు సూచించారు.

# లెర్నింగ్ సెంటర్‌కు పార్ట్ టైం అధ్యాపకులు కావలెను

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ పట్టణంలో పేద విద్యార్థుల కోసం త్వరలో నెలకొల్పనున్న లెర్నింగ్ సెంటర్!నందు 8,9,10 తరగతుల విద్యార్థులకు గణితం, భౌతిక రసాయన శాస్త్రము మరియు జీవ శాస్త్రము సబ్జెక్టులను బోధించేందుకు పార్ట్ టైం అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ప్రవీణ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.మహబూబ్ నగర్ కు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఎంపికైన వారికి నెల రోజుల పాటు డిజిటల్ బోర్డు పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఎంపికైన అభ్యర్థులు ప్రతి రోజు సాయంత్రం 3 గంటల పాటు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాల్సి ఉంటుంది. అర్హతలను బట్టి వారికి రూ:15000 గౌరవ వేతనంగా చెల్లించబడును. నిర్ణీత ఫారం లో నింపిన ధరఖాస్తులు మీ బయోడేటా టి.శ్రీనివాసులు అర్బన్ ఎం ఆర్ సి మెట్టుగడ్డలో 17 వ తేదీన దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్నిచర్ కొరకు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్

**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫర్నిచర్, ఇతర బేసిక్ అవసరాల కొరకు ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ విన్నపం మేరకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మూడు లక్షల రూపాయల మంజూరు చేస్తూ (%ౖతీశీఎ చీశీ 215/జఖీ%/2023-24-106) ద్వారా ఉత్తరులను ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నిధులను విద్యార్థుల ఫర్నిచర్, ఆఫీస్ ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్ తదితర వాటిని కొనుగోలు చేయుటకు వినియోగించనునట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. కళాశాల అవసరాల దృష్ట్యా అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి పేదలకు వరమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన 27 మంది లబ్దిదారులకు రూ. 9లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆనందకుమార్ కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, చిన్న, హన్మనాయక్, రవి, చిత్తరి శ్రీను, రమాకాంత్ రెడ్డి, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, పుస్తకాల రాహుల్, మిరియాల దామోదర్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, శంకర్ నాయక్, కేశవులు, ప్రవీణ్, విక్కీ భాయ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, పరశురాం, శివ, లబ్ది దారులు ఉన్నారు.

## పిఎసిఎస్ ఉప్పునుంతల బ్యాంకు ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పిఎసిఎస్ బ్యాంకు పరిధిలో వివిధ గ్రామాలు ఉప్పునుంతల కొరటికల్లు, వెల్టూరు, మర్రిపల్లి, ఉప్పరపల్లి లక్ష్మాపూర్, దాసర్లపల్లి, మొల్గర, జప్తి సదగోడు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ సత్తు భూపాల్ రావు తెలియజేయడం జరిగింది,. వరి సాగు చేసిన రైతులు ఆయా గ్రామాల క్లస్టర్ ఏ ఈ ఓ దగ్గర సాగుచేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు, బ్యాంకు అకౌంటు వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఇచ్చి గవర్నమెంట్ నిర్ణయించిన మద్దతు ధరకు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి దళారులకు అమ్మకుండా లబ్ధి పొందాలని చైర్మన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో శ్యామ్ మామ్ కార్యక్రమం నిర్వహించిన రామచంద్రమ్మ టీచర్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్లగుట్ట ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో శ్యామ్ మామ్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పిల్లల తల్లితండ్రులకు శ్యామ్ మామ్ కానీ పిల్లల లో పోషణ లోపల గురించి చెప్పారు. ఈ లోపం ఉన్న పిల్లలు మానసికంగా శరిరకరంగా ఎదుగుదల కూడా తక్కువగా ఒంటుంది అలాగే బరువు కూడ తక్కువ ఒంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ రామచంద్రమ్మ, విద్యుల్లాత, కృష్ణవేణి ఆయా ఉమా బాయ్ మరియు పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదా శివ రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లో విక్రయించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. ఏ. సి. స్. చైర్మన్ పుట్టిఈదప్ప, మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, సాయి రెడ్డి, సురేందర్ రెడ్డి, భగవంతు, నవీన్ రెడ్డి, సదానందం, గోవింద్ రెడ్డి, శ్యామ్యూల్ రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంపన్నులతో సమానంగా సన్న బియ్యాన్ని అందజేస్తున్న తెలంగాణ ప్రభుత్వం : కలెక్టర్





**గద్వాల మేజర్ న్యూస్:** పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సంపన్నులతో సమానంగా సన్న బియ్యాన్ని అందజేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. కేటిదొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో లబ్దిదారుడు సురేష్ నాయక్ కుటుంబ సభ్యులతో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. తద్వారా రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.సన్న బియ్యం పథకం ద్వారా రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారుడు తెలిపారు. అనంతరం కలెక్టర్,శాసన సభ్యులు గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు తహసీల్దార్ హరికృష్ణ,అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ముగిసిన 'పది' మూల్యాంకనం - ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన డిఇఓరమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం ఈనెల 7వ తేదీన ప్రారంభమై మంగళవారంతో ముగిసిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మూల్యాంకన కేంద్రంలో చీఫ్ ఎగ్జామినర్లుతో డీఈవో రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ జిల్లాలో మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవరోధాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 384 మంది సహాయ ఎగ్జామినర్లు,130 మంది స్పెషల్ అసిస్టెంట్స్ విధులకు హాజరై 1,34,503 జవాబు పత్రాలను మూ ల్యాంకనం చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి చేశామని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలైనా, ఇంటింటి గణనైనా, పరీక్షలు, మూల్యాంకన అయినా అప్పగించిన ఏ విధులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే జిల్లా విద్యాశాఖకు మంచి పేరు ప్రతిష్టలను తేవడం చాలా సంతోషదాయకంమని డిఇఓ అన్నారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా గత 9 రోజులుగా మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఇఓ రమేష్ కుమార్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. చివరి మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్ని రానున్న విద్యా సంవత్సరంలో పదవి విరమణ పొందనున్న సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, డి రాజయ్య లను చీఫ్ ఎగ్జామినర్లును శాలువాతో సత్కరించారు. గత మూడు సంవత్సరాల నుండి లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలను మూల్యాంకన ప్రక్రియకు అప్పగించి సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ రాజును డిఇఓ శాలువాతో సత్కరించారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చివరి రోజున రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 20482, హిందీ 19180, ఇంగ్లీష్ 11991, లెక్కలు 23406, ఫిజికల్ సైన్స్ 26100, బయోసైన్స్ 14088, సోషల్ 17616, ఒకేషనల్ 1604, తెలుగు రెండోవ సబ్జెక్ట్ 36 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా, సత్యనారాయణ రెడ్డి,జె. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య నరసింహులు,యంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీ పని దినాలకు డబ్బులు సరిగ్గ ఇవ్వాలంటూ కూలీల నిరసన



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రజలందరికి ఆర్థిక భరోసా ఉండే విధంగా ప్రభుత్వం చేపడుతున్న గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఆయా గ్రామాల కూలీలకు నెల రోజుల నుండి డబ్బులు సరిగ్గ పడడం లేదని రేవల్లి మండలంలోని నాగపూర్ ఉపాధి లబ్ధిదారులు మంగళవారం నిరసనలు చేపట్టారు. వారం రోజులు కష్టపడి పని చేస్తే అందులో రెండు రోజులు పని వేతనం కొట్టి వేస్తున్నారని, చేసిన పనికి కూడా డబ్బులు సరిగ్గా చెల్లించకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పని ప్రదేశాలలో సేదతీరేందుకు టార్పాలిన్లు, దాహం వేస్తే తాగడానికి మంచి త్రాగునీరు,పని సమయంలో గాయపడితే మెడికల్ కిట్లు అందించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన గుణపాలు, పారలు వంటి పరికరాల సరఫరా లేకపోవడం, పని ప్రదేశాలలో ఎండాకాలంలో గట్టి నేలను తవ్వించడంతో కొలతలలో కూడా తేడాలు వస్తున్నాయని,వారు అనుకున్న లక్షాలకు అనుగుణంగా పనులు పూర్తి కావడం లేదంటూ అధికారులు చెబుతున్నారని. దీంతో కష్టమైన పనిచేసిన కూలీలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన ఉన్న అధికారులు స్పందించి పని ప్రదేశాలలో వేతనదారులకు అన్ని వెసులుబాటు ఉండేలా చర్యలు తీసుకొని చేసిన పని దినాలకు డబ్బులు చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు కోరారు.

## ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి:ఎస్పీ యోగేష్ గౌతమ్



**మరికల్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం మధ్యాహ్నం మరికల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉంటే నేరుగా ఆఫీస్ లో సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసులు దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో 5%o% ఇంప్లిమెంటేషన్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని ప్రతి ఒక్కరు అంకితాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. కోర్టులో నిందితులకు శిక్షలు పడేలా భౌతిక సాక్షంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలని తెలియజేశారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. దొంగతనాల నిర్మూలన కొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని తెలియజేశారు.ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలి అని పేర్కొన్నారు.సైబర్ నేరాలపై1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రతా భరోసా కల్పించే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలని ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ - 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు.బ్లూ కోట్స్ పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని రౌడీ షీటర్స్ కేడీలు సస్పెక్ట్ ఇళ్లను తనిఖీ చేయాలని పాయింట్ బుక్స్ ను తనిఖీ చేయాలని గ్రామాలలో ప్రధాన కూడళ్ల వద్ద విజిబుల్ పోలీసింగ్ ఉండాలని నేరాల నివారణకు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజేందర్ రెడ్డి.ఎస్సై రాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
16 ఏప్రిల్ 2025

# దళారుల చేత రైతులు మోసపోవద్దు

## - పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దళారులచేత రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తున్న సెంటర్లలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం పిఏసిఎస్ పరిధిలో ఉన్న కల్వకుర్తి, ఊరుకొండ మండలాలలోని 22 సెంటర్ల యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు, సమావేశంలో జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం విక్రయించే రైతుల నుండి ఆధార్ కార్డు, రైతు పట్టా పాస్ బుక్కు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీల తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన పంట ధ్రువీకరణ పత్రాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకురావాలని సూచించారు, ధాన్యం సన్న రకానికి 2320 తో పాటు 500 బోనస్, దొడ్డు రకానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు, రైతులకు నిర్ధారించిన సెంటర్లలోనే ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు, నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, సీఈవో వెంకట్ రెడ్డి, సెంటర్ ఇంచార్జి లు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కి కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజాపరిషత్ మాజీ అధ్యక్షులు జె.విజయ్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** గట్టు మండలంలో గత కొంతకాలంగా బలిగెర ఓ హెచ్‌బిఆర్ నుండి సప్లై కాపాడుతున్న మిషన్ భగీరథ నీళ్లు చిన్నోనిపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్‌కు అంతంపల్లి. ఈడిగోనిపల్లి మరియు సంకాపురం గ్రామాలకు గత కొంతకాలంగా మిషన్ భగీరథ నీళ్లు సరిగా ట్యాంకులకు వెళ్లనందున ఇట్టి విషయాన్ని శాసనసభ్యులు బండ కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ దృష్టికి తీసుకెళ్లిన దృశ్య వెంటనే మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి ఎస్టిమేషన్స్ వేయించి చిన్నోనిపల్లి ఆర్ అండర్ సెంటర్ దగ్గర సంపు నిర్మించుటకు 19 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించినందుకుగాను శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ బియం సంతోష్‌కి మరియు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఇక్కడ సంపు నిర్మించడం ద్వారా భవిష్యత్తులో ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌తో పాటు అంతంపల్లి ఈడుగోనపల్లి సంకాపురం గ్రామాలకు మిషన్ భగీరథ నీటి ఎద్దడి తీరుతుందని మండల ప్రజాపరిషత్ మాజీ అధ్యక్షులు జె.విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేశవరావుపల్లిలో వీధి దీపాల స్తంభాల ఏర్పాటు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** కేశవరావుపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు,వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిల దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి15విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించి,గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేయించారు.ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ యువత అధ్యక్షులు వాసు యాదవ్,నాయకులు సంతోష్,తలారి రవి, రాములు, కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ అభ్యర్థులు అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుంది కావున అభ్యర్థులందరూ హాజరై చెక్కులు తీసుకోవాలని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సిబ్బంది కోరడం జరిగింది.

# సీనియర్ సిటిజన్ ఫోరం సేవలు అభినందనీయం

## - ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి మజ్జిగ పంపిణీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు








**పాలమూరు మేజర్ న్యూస్:** సమాజానికి సీనియర్ సిటిజన్ ఫోరం అందిస్తున్న సేవలు అభినందనీయమని డీ ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చేపట్టిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విశ్రాంతి సమయంలోను అవిశ్రాంత సేవలు అందించేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం బృందం దశలవారీగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం పట్ల ప్రజలు,ఉద్యోగుల నుండి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతిరావు మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్నాయని, మండు టెండల్లో ట్రాఫిక్ సేవలు అందిస్తున్న సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. కలెక్టరు ఇచ్చిన ప్రత్యేక వాహనంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పనిచేస్తున్న దగ్గరకు వెళ్లి మజ్జిగ అందజేస్తామని చెప్పారు. ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నస్కటి నాగభూషణం మాట్లాడుతూ ఫోరం ఏర్పడినప్పటి నుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, సామాజిక సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేస్తున్నామన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామన్నారు. చలికాలంలో రైల్వే స్టేషన్, బస్టాండు ప్రాంతాల్లో రోడ్లపై పడుకునే అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశామని, ఎస్వీఎస్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో ఉచితవైద్య శిబిరం నిర్వహించమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో తమ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామన్నారు. ట్రాఫిక్ సిఐ భగవంతు రెడ్డి మాట్లాడుతూ వయసులో పెద్దవారైనా తక్కువ వయసు వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సేవలందించడం సంతోషకరమని, వారి సేవలను సమాజం మరువబోదని,ఫోరం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ చౌరస్తా, న్యూ టౌన్, వన్ టౌన్ చౌరస్తా, క్లాక్ టవర్, అశోక్ టాకీస్, తెలంగాణ చౌరస్తా ప్రాంతాల్లో 25 లీటర్లు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ లు గోపాల్ నాయక్ సాయికుమార్, హెడ్ కానిస్టేబుల్ అంజన్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్ రమేష్, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు బాలయ్య, లక్ష్మణ్ గౌడ్,హనుమంత్ రెడ్డి, మోహన్ రావు,సుభాష్ ఆర్య అహ్మద్,రాజ సింహుడు,బుచ్చన్న, రాములు కోటేశ్వర్ రెడ్డి, జి నాగభూషణం పాల్గొన్నారు.

# బీసీ భవనం కేటాయించాలని బీసీ కుల సంఘాల విజ్ఞప్తి

## - సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏ యెన్నం



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లాలో 65 శాతం బీసీలు ఉన్నందున బీసీ సంఘాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు, సమావేశాలు పెట్టుకునేందుకు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించుకునేందుకు తమ బీసీ కుల సంఘాలకు ప్రత్యేక బీసీ భవన్ కేటాయించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి బిసి కుల సంఘాలు, ప్రజా సంఘాలు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఎక్కడ ప్రత్యేక బీసీ భవన్ లేదని, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో బీసీల పట్ల చొరవచూపి బీసీ భవనం కేటాయించినట్లయితే రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ జిల్లా పేరు చిరస్థాయిగా ఉండటమే కాకుండా బీసీల అభిమానం చురగొనేందుకు అవకాశం ఉందన్నారు. బీసీలు వివిధ కార్యక్రమాలు సొంత డబ్బులతో పెట్టి నిర్వహిస్తున్నారు కాబట్టి ఒక బీసీ భవన్ ఉంటే ఇటువంటి ఖర్చులు తగ్గించుకొని సంఘాల అభివృద్ధికి తాము ఖర్చు పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బీసీ సంఘాల విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించి త్వరలో జిల్లా కేంద్రంలో బీసీ భవన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం సంతోషదాయకామని బీసీ సంఘాల నాయకులు అన్నారు.బి సి సంఘాల ప్రతినిధులు మోడల శ్రీనివాస్ సాగర్, సారంగి లక్ష్మి కాంత్,బుగ్గన్న, రామచంద్రయ్య, చిట్యాల రాములు, వడ్డెర చంద్రయ్య,పురుషోత్తం, అశ్విని సత్యం,డి కృష్ణ, నాగప్ప, చంద్రశేఖర్, మల్లేష్,నగేష్,పాలమూరు కృష్ణయ్య సత్యం, ఆశన్న ముదిరాజ్,మ్యాదరి రాములు,తాయప్ప ముదిరాజ్ ,పాలకొండ గోవర్ధన్, ఆశన్న,సత్యనారాయణ సాగర్, ,కన్నా,కొంకతి రాములు,సతీష్, డి. ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు రెండు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలలుగా చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. గ్రామాలలో పనులుచేస్తున్న ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించడం లేదని కనీసం మంచినీటి సరఫరా కూడా చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కూలీలకు కావలసిన వసతులు కల్పిస్తూ 15 రోజులకు ఒకసారి బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్నికోరారు. కూలీలు పనులు చేస్తున్న ప్రదేశంలో ప్రమాదం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల కూలీలతో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మీసాల వెంకటయ్య పులిజాల శీను పరమేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం : కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామ సమీపంలో గల స్వయంభూహ వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలు నడుమ కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ వేద పండితులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రక్తంగా జరిపించారు. శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి నూతన దంపతులు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు శివపార్వతుల కల్యాణంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి మాజీ జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి లు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు అంతకుముందు శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ శివపార్వతుల కళ్యాణం లో పాల్గొన్న ప్రముఖులకు దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు రాత్రికి శివపార్వతుల ఉష విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి పై అధికారులు శ్రద్ధ తీసుకోవాలి

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు వినోద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం నారాయణపేట పట్టణంలో వేసవి లో నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు సతమతం అవుతు న్నారనీ నగర బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాకాలం, శీతాకాలంలో మిషన్ భగీరథ పైపు లైన్లు తరచూ లీకేజీ అయ్యి రోజుల తరబడి ప్రజలకు నీటి సరఫ రా నిలిచిపోయి కష్టాలు పడ్డారని అన్నారు.వేసవి లోను మిషన్ భగీరథ పైపు లైన్లు మరమ్మతుతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు.అయినా మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోక పోవడం విచారక రమని అన్నారు.ఇప్పటికైనా రానున్న వేసవిని రోజులను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలం లోని గోకారంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇందిరమ్మ నిర్మాణాన్ని, నర్సరీలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే వానకాలం నాటికి నర్సరీలలోని మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. నర్సరీలలో మొక్కల మధ్యలో ఉన్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేసి రోజు పూట నీరు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను సారంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మానించుకోవాలని లబ్ధిదారులకు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## నేడు సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి దేవాలయ హుండి లెక్కింపు : ఆలయ చైర్మన్ దేరం రామశర్మ



**చారకొండ, మేజర్ న్యూస్:** రెండో అపర భద్రాదిగా పేరుగాంచిన మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి హుండిని బుధవారం లెక్కింపు ఉంటుందని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 11 వరకు జరిగిన సీతారామచం ద్రస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకొని హుండిలో వేసిన కానుకలను ఆలయంలో దేవదాయ, ధర్మదాయశాఖ, తహసీల్దార్ సునిత, ఎస్ఐ శంషుద్దీన్. ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు.

## ఆర్థిక శాస్త్రం దేశాభివృద్ధి లో ముఖ్యభూమిక - ప్రిన్సిపాల్ డా మధుసూదన్ రెడ్డి




**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవరం పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీలో సెమినార్ హాల్ యందు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జాతీయ అర్థశాస దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథి గా హాజరై మాట్లాడుతూ ,దేశాభివృద్ధిలో ఆర్థిక శాస్త్రం ముఖ్య భూమిక వహిస్తుందని, ఎగుమతులను ప్రోత్సహించాలని, దిగుమతులకు ప్రత్యామ్నాయాలు చూసుకోవాలని, స్వదేశీ వస్తువులను కొనడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాఘవేంద్రరావు ,అధ్యాపకులు డాక్టర్ జిమ్మీ కార్టన్ ,డా శివలింగం ,రాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దక్షిణ కాశికాంబ సమేత కమటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### - సనాతన ధర్మం విశిష్టతలను భక్తులకు తెలిపిన జగద్గురు శ్రీ శ్రీ కాశీతేంద్ర గురు స్వాములు





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** హిందువులు సనాతన ధర్మంతోపాటు ఐక్యమత్యం పాటించాలని.. హిందు ధర్మ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని జగద్గురు శ్రీ శ్రీ కా%శీ%తేంద్ర గురు స్వామి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని పాతబజార్ శ్రీ దక్షిణ కాశికాంబ సమేత కమటేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట వేడుకల్లో భాగంగా మంగళవారం వేద పండితుల మంత్రాల మధ్య పూజలు వైభవంగా జరిగాయి. రోడ్ల విస్తరణలో కాళిమాత ఆలయాన్ని తొలగించడంతో ప్రస్తుతం పునః ప్రతిష్ట మహొత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా చేపడుతున్నారు.ఈ క్రమంలో ఒక్కొక్క క్రతువు యొక్క ప్రాధాన్యతను జగద్గురు శ్రీ శ్రీ కా%శీ%తేంద్ర గురు స్వామి భక్తులకు వివరిస్తూ సనాతన ధర్మం యొక్క విశిష్టతలను తెలిపారు.హిందు ధర్మ పరిరక్షణపై ఆధ్యాత్మిక ప్రవచనలు చేశారు.సనాతన ధర్మాన్ని పాటించాలని... ధర్మం యొక్క విశిష్టత గురించి సమాజానికి,నేటి తరాలకు తెలియజేయలన్నారు.పుట్టిన రోజు వేడుకల్లో దీపాలు ఆర్పీ, కేకు కట్టింగ్ వంటివి చేయకూడదని.. వృధా ఖర్చు చేయకుండా సాటి వారికీ సాయం చేసినప్పుడే మన జన్మ సార్థకం అవుతుందన్నారు. మొదటఆలయ ప్రాంగణం వద్ద ఉదయం భక్తులు హొమాలు చేశారు.సుప్రభాత సేవ, సహస్ర నామ పూజలు, విగ్రహ పంచామృత స్నానం, జలదివాసం, క్షిరాదివాసం, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద స్వీకరణ, సాయంత్రం శ్రీ దక్షిణ కాశికాంబ సమేత కమటేశ్వర స్వాముల ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది. కాళీ కాంబ అమ్మవారి నామ స్మరణలతో పూజ కార్యక్రమానికి ప్రవాహంలా తరలి వచ్చిన భక్తులతో పాత బజార్ కాలనీ అంత కాషాయివర్ణంగా మారింది.

## ప్రతి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూసే బాధ్యత కార్యకర్తలదే

### - మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలంలో మంగళవారం రోజున మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ వివిధ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇబ్రహీంపట్నం గ్రామంలో బిజెపి జెండా కట్ట ఆవిష్కరణ చేసి దాదాపు 30 మంది కార్యకర్తలను కండువగప్పి ఆహ్వానించడం జరిగింది.కన్మనూర్ గ్రామంలో నూతనంగా ఐమాక్స్ లైట్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల తప్ప దేశంలో ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ లేదు కేవలం ఓట్ల కోసం సీట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని తెలిపారు. దేశంలో అన్ని వర్గాలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎక్కడ కూడా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు కావడం లేదా అని అన్నారు. కానీ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి ఒక సంకల్పంతో ముందుకు సాగుతున్న అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్క గ్రామానికి చేరేలా ఉన్నామని తెలిపారు. అనంతరం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్.మండల అధ్యక్షుడు వేణుగోపాల్. జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తిరుపతిరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి. అధికార ప్రతినిధి నర్సం గౌడ్. మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజనగరంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏం. రఘు వర్ధన్ రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రాజనగరం %రాజా% పరిధిలోని రాజనగరం,రాజపేట, అచ్చుతాపురం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో అధ్యక్షులు ఎం రఘువర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎం రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం వడ్లు గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు రూపాయలు 2320/బి సాధారణ రకానికి 2300/- మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500/-రూపాయలు బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం తక్కువగా ఉండేటట్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శ్రీ సంజీవ్ సాగర్,సుదర్శన్ రెడ్డి,శివ శంకర్ రెడ్డి ,ఎల్లపు రాములు, కురుమయ్య పంచాయతీ సెక్రెటరీ శ్రీమతి రమాదేవి ,మాజీ సింగల్ విండో డైరెక్టర్లు ఎస్ నాగిరెడ్డి, రొట్టెల రాములు ,ఎం రామకృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాపిరెడ్డి ,మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆర్ సత్తయ్య మరియు బుచ్చారెడ్డి,వేమారెడ్డి రొట్టెల మన్యం ఆర్ బండలయ్య కాంతయ్య కుమ్మరి శివుడు సింగల్ విండో సీఈవో మహేందర్ మరియు స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు విడుదల చేయాలని ప్రాజెక్టుపై రైతుల ఆందోళన

### - ప్రాజెక్టుపై నాలుగు గంటల సేపు రైతుల ధర్నా







**అమరచింత, మేజర్ న్యూస్:** జూరాల ప్రాజెక్టు కింద రైతులు సాగు చేసుకుంటున్న వరి పంటలకు సాగునీటివి విడుదల చేయాలని రైతులు పెద్ద ఎత్తున ప్రాజెక్టుపై మంగళవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి పంటలు పొట్ట దశలో ఉండి ఎండిపోతున్నావని రైతులు ఆవేదన చెంది మూకుమ్మడిగా కట్టకింది పల్లెలు, ఆత్మకూర్, అమరచింత మండలాలకు చెందిన రైతులు ప్రాజెక్టు దగ్గరికి చేరుకొని దాదాపు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట దాకా రైతులు ప్రాజెక్టుపై రాస్తారోకో నిర్వహించారు. ప్రాజెక్టుపై రైతులు ఆందోళన చేస్తున్న క్రమంలో ప్రాజెక్టుపై ఉన్న రహదారిలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులకు అంతరాయం కలిగింది. వరి పంటలకు సాగునీరు విడుదల చేసేదాకా ప్రాజెక్టు పై ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేయమని భీష్మించి పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. రైతులు ప్రాజెక్టుపై ఆందోళన చేస్తున్న ప్రదేశానికి ఎస్సై బి. సురేష్ పోలీస్ బృందంతో వెళ్లి రైతుల ఆవేదన ను అర్థం చేసుకొని ప్రాజెక్టు అధికారులు ఫోన్ ద్వారా వివరాలను అడిగారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద పంటల సాగు చేస్తున్న రైతుల కష్టాలను గుర్తించి ఒక తడికి సాగునీరు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రాజెక్టు ఇంజనీర్లకు ఫోన్ ద్వారా మాట్లాడారు. ముందుగాను ప్రాజెక్టు అధికారులు స్పందించి చివరి పంటలకు సాగునీరు అందించుటకు సానుకూలంగా ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. ఎస్సై సురేష్ హామీ మేరకు రైతులందరూ ఆందోళన కార్యక్రమాన్ని విరమింప చేశారు.

# ఇండ్ల పైకి వరదనీరు రాకుండా కల్వర్టు ఏర్పాటు చేయాలి

## - సిపిఎం మండల నాయకులు సిద్దయ్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముకురాల గ్రామం ఎస్సీ కాలనీలో ఇండ్ల పైకి వరదనీరు రాకుండా కల్వర్టు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల నాయకులు సిద్దయ్య తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములుకు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో దాదాపు 100 ఇండ్లు ఉన్నాయని, వరద నీరు, మురుగునీరు నిత్యం ఇళ్ల మధ్యలోనే పారుతుండడంతో పాములు తేళ్లు ఇళ్లల్లోకి వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు, కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో ను కోరారు, అదేవిధంగా నూతనంగా కల్వర్టు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు,వినతి ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి పరమేష్, వెంకటయ్య ,హుస్సేన్, రామార్జున్, బద్రి తదితరులు ఉన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని జోగులంబా గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం రుణాల విషయం లో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని మొదట దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామ స్థాయి లో సెక్రెటరీ పట్టణంలో వార్డు ఆఫీసర్ ద్వారా జరిగే వేరిఫికేషన్ పూర్తి అవ్వడం లేదని ,ట్రైనింగ్ అయిపోయిన కూడా బ్యాంక్ ఋణాలు విషయంలో ఇబ్బందులు పెడుతూన్నారని కావున ఈ విషయాలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్ ,పట్టణ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ ,మండల అధ్యక్షుడు చెనుగొని పల్లి శ్రీనివాసులు, పార్లమెంట్ కో కన్వీనర్ శ్యామ్ రావ్, తదితరులు ఉన్నారు.

# అచ్చుతాపురం గ్రామ బిజెపి అధ్యక్షులు గా చెవ్వ సాయిలు ఏకగ్రీవ ఎన్నిక



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో బక్క గాంధీ ఆధ్వర్యంలో భారతీయ జనత పార్టీ నూతన కమిటీ వేయడం జరిగింది. చవ్వ సాయిలు గారికి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక బీజేపీ పార్టీ లొ చేరడం జరిగింది ఈ కమిటీ అధ్యక్షునిగా చవ్వ సాయిలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి చవ్వ సాయిలు ను అభినందిచి సన్మానించడం జరిగింది. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అరవై మోసాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. గ్రామంలో అత్యధిక నిధులు కేంద్రం నుండి వస్తున్నాయన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి జనాలు బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి , వనపర్తి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ , భాజపా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా రిజిస్టర్ అయిన సంఘాలకే ప్రాధాన్యత

## - ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయకుమార్ ముదిరాజ్

## - జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** చట్టబద్ధంగా రిజిస్టర్ అయిన సంఘాలకే అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ కోరారు మంగళవారం ముదిరాజ్ మహాసభ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈరోజు మహబూబ్నగర్ లో ఈ సమావేశం నిర్వహించి జిల్లా నూతన కమిటీలు వేయడం జరిగింది అన్నారు కొందరు స్వార్ధపరులు అవకాశవాదులు తమ పబ్బం గడుపుకోవడానికి ముదిరాజ్ కులాన్ని రాజకీయ అవసరాలకు స్వార్ధానికి వాడుకోవాలని చూస్తున్నారని అలాంటి వారి పట్ల ముదిరాజ్ కులస్తులు రాజకీయ పార్టీ నేతలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రధాన సంఘాల నేతలను పక్కకు పెట్టి అవసరం కోసం పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి రోజుకో సంఘం పెట్టుకునే వాళ్లు నిర్వహించే కార్యక్రమాలకు వెళ్లి అధికార పార్టీ నేతలు అభాసపాలు కావద్దని కోరారు. జిల్లా ముదిరాజ్ మహాసభ భవనం శ్రీనివాస్ కాలనీలో ఉందని ఇది 1150 రిజిస్టర్ నెంబర్ తో ఒక ట్రస్టు మరియు ఫౌండర్ మెంబర్స్ తో కూడుకున్న కమిటీ ముదిరాజుల్ కోసం కొన్న స్థలం అని ఈ మధ్యలో కొందరు స్వార్ధపరులు అప్పటికప్పుడే సంఘాలను తయారు చేసుకుని వాట్సప్ గ్రూపులలో ముదిరాజ్ భవనంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ ముదిరాజులను తప్పుదోవ పట్టిస్తున్నారని అధికార పార్టీ ఈ విషయంలో వాస్తవాలను గమనించి మసలుకోవాలని సూచించారు . ముదిరాజులు కూడా ఇలాంటి గుర్తింపు లేని సంఘాల చేసే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కోరారు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ అధ్యక్షతన ఈరోజు ఎన్నుకున్న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పనిచేసే కార్యవర్గానికి మద్దతు ఉండి ముదిరాజ్ భవనం అభివృద్ధికి గాని ముదిరాజుల సర్వతోముఖాభివృద్ధికి గాని కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు మెట్టు కాడి ప్రభాకర్ మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ఇంతమంది ప్రముఖులు వచ్చి జిల్లా కార్యవర్గంలో భాగస్వాములు అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు రాజకీయాలకతీతంగా ముదిరాజుల అభివృద్ధి కోసం మనమంతా సంగటితంగా కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని ప్రతి సామాన్య ముదిరాజ్ కూడా తెలంగాణ ముదిరాజ్ మహాసభ అందుబాటులో ఉండి అన్ని సమస్యల పైన సంఘటితంగా పోరాడి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని తెలిపారు నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ గారికీ అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలుపుతూ నన్ను ఆశీర్వదించి నాతోపాటు జిల్లా కమిటీలో మరియు పట్టణ కమిటీలో మండలాల బాధ్యులుగా ముందుకొచ్చి నాయకత్వం వహించే ముదిరాజ్ బంధువులకు కూడా తనవంతుగ సహకారం ఉంటుందని తెలిపారు. మున్ముందు అన్ని వార్డులలో అన్ని గ్రామాలలో అన్ని మండలాలలో తాలూకాలు ముదిరాజ్ కమిటీలు వేయనున్నామని అందరూ పార్టీలకు అతీతంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ఆశీస్సులతో ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నన్నారు ప్రతి ముదిరాజ్ బంధుమిత్రులు స్వచ్ఛందంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభలో పనిచేయుటకు కులం మీద పిచ్చి ఉన్న వాళ్లకు తప్పకుండా అవకాశం ఉంటుంది తప్పకుండా వాళ్లు జిల్లా అధ్యక్షునిగాని రాష్ట్ర ఉపాధ్యక్షులుగాని కలవాలని కోరారు ఈ కార్యక్రమానికి వచ్చేసిన మహబూబ్నగర్ జిల్లా ముదిరాజ్ బంధువు బంధుమిత్రులకు అందరికీ పేరుపడిన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక. జిల్ల అధ్యక్షులు మెట్టుకాడిప్రభాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు తాటికొండ రాములు ముదిరాజ్, జీనుగరి రవి ముదిజ్, కావలి బాల సాయన్న ముదిరాజ్, పిల్లి శ్రవన్ కుమార్ ముదిరాజ్. ప్రధాన కార్యదర్శి చెన్నయ్య ముదిరాజ్ ( మునిమోక్షం), కోశాధికారి టి.లక్ష్మి నారాయణ ముదిరాజ్, ఎన్.శ్రీనివాస్ ముదిరాజ్. సంయుక్త కార్యదర్శులుగా గాళ్ళ రాకమయ్య ముదిరాజ్, పసుల బుచ్చన్న, రాచాల నరేందర్ ముదిరాజ్, గోనెల రాములు ముదిరాజ్, కొత్త కృష్ణయ్య ముదిరాజ్, పిల్లి శ్రీహరి ముదిరాజ్, గొనేల నాగరాజు ముదిరాజ్, రాజశేకర్ ముదిరాజ్. పట్టణ అధ్యక్షులు పట్టణ ప్రధాన కార్యదర్శి బి. కిశోర్ కుమార్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు గూల్ల మోహన్ ముదిరాజ్, జిల్లా యువత అధ్యక్షులు ఏ గంఘాధర్ ముదిరాజ్, పట్టణ యువత అధ్యక్షులు తిమ్మాపురం నరసింహ ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి, బార్ భరత్ ముదిరాజ్, పట్టణ యువత ఉపాధ్యక్షులు పీ ఆంజనేయులు, తుపాకుల చంద్రుడు, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు ఆగారం రాములు ముదిరాజ్, హన్వాడ మండల కన్వీనర్ బొక్క రాజు ముదిరాజ్ 21 వార్డు అధ్యక్షుడు వెల్టూర్ చాణిక్య పదవ వార్డ్ అధ్యక్షుడు

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 2025 2026 అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, విద్యార్థుల తల్లిదండ్రులకు 10 శాతం, 15 శాతం రాయితీ ఇస్తామంటూ తల్లిదండ్రుల రక్తం తాగుతున్నారంటూ మండిపడ్డారు, కల్వకుర్తి పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు, కల్వకుర్తి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని, అలాంటి పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి ఇచ్చిన వారిలో విద్యార్థి సంఘ నాయకులు మధు, రిత్విక్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# కస్తూరిబాలో 9వ తరగతి చదువుతున్న యోగేశ్వరి ఆత్మహత్యాయత్నం

## - జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

## - ప్రత్యేక అధికారి అందుబాటులో లేకపోవడం వల్లనే సంఘటన

## - ఆరోపించిన విద్యార్థిని తల్లిదండ్రులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిల్ కొండ కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న యోగేశ్వరి విద్యార్థి సోమవారం యాసిడ్ తాగి ఆత్మహత్య యతనానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధ్యాయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో కళాశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్కడ పనిచేసే కూలీల ఫోన్లో రావడంతో ఆ ఫోన్లు ఎత్తడానికి వెళ్లిన విద్యార్థిని ఉపాధ్యాయులు మందలించడంతో ఆత్మ ఆత్యాయత్నానికి పాల్పడిందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థిని సూసైడ్ చేసుకునే సమయంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి అందుబాటులో లేకపోవడం వలన ఇలాంటి సంఘటన జరిగిందని తల్లిదండ్రులు , దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వసతి గృహాన్ని సంఘాల నాయకులు సందర్శించి ప్రత్యేక అధికారికి ఫోన్ చేసిన స్పందించడం లేదని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉంది. పాఠశాల ప్రిన్సిపాల్ హారిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉంది ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యార్థినికి దగ్గరుండి వైద్య చికిత్స చేయించడం జరిగిందని పాఠశాల ప్రత్యేక అధికారిని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన గౌసియా బేగం (54) మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అభయ హస్తం ద్వారా 5000 రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న చంద్రశేఖర్ కేతపల్లి వెంకటయ్య అబ్దుల్లా ఖాన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల పీరు కొంకలి కృష్ణయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ శ్రీశైలం ఎండి ఖాలిక్ తదితరులున్నారు.

## అచ్చంపేట మండలంలో ఓ వ్యక్తి దారుణ హత్య.



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని నడింపల్లి గ్రామానికి చెందిన వీరయ్య ను గ్రామ శివారులోని హైదరాబాద్-అచ్చంపేట ప్రధాన రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం ఉదయం గొడ్డల్లతో దాడి చేసి హత్య చేశారు. ఘటనకు సంబంధించిన విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోనీ పల్లె మైసయ్య (56) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విరి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ,ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## సుంకరాంపల్లిలో ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యుడు జి. మధుసూదన్‌రెడ్డి ఆదేశానుసారం అడ్డాకుల మండల పరిధిలోని సుంకరంపల్లి గ్రామంలో మంగళవారం అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట శ్రీహరి ఆధ్వర్యంలో గ్రామ వీధులలో పాదయాత్ర నిర్వహించి ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడి సత్యం, అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలని ఆచరించి సమ సమాజ నిర్మాణ కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డియం కార్యక్రమమం

నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: పట్టణ మరియు కోస్గి పరిసర ప్రాంతాల ప్రజల కోసం నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహించబడునట్లు డిపో మేనేజర్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశమును ప్రయాణికులు ఫోన్ నెంబర్ కు 7382826293 కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు సూచనలను తెలియజేయాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద పాడు ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఎస్ఏ 2 పరీక్షలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా చిన్న పాడు పాఠశాలను సందర్శించి ఎస్ఏ2 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి విద్యార్థులు ఎలా రాస్తున్నారో చూడడం జరిగింది. పరీక్షలకు అందరూ విద్యార్థులు హాజరుకావాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. పాఠశాల సందర్శనకు వచ్చిన డైట్ కాలేజీ విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజనము కూడా పరిశీలించి మెనూ ప్రకారం చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాఘవాచారి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి - పియు అధ్యాపకులు




**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం దగ్గర పియు ఒప్పంద అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఒప్పంద్యాపకులను ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, బడ్జెట్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లలో పనిచేస్తున్న ఒప్పందం ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీ నమ్ముకుని బతుకుతున్నామని, ఉన్న పలంగా నోటిఫికేషన్ ఇచ్చి మా గొంతు నొక్కడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ భూమయ్య, డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ విజయభాస్కర్, ప్రభాకర్ రెడ్డి ,డాక్టర్ సోమేశ్వర్, డా సుదర్శన్ రెడ్డి, డా రవికుమార్, డా మృదుల తదితరులు పాల్గొన్నారు.

## 17న సాహిత్యం పై జాతీయ సదస్సు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ ( స్వయం ప్రతిపత్తి )కళాశాలలో 17 న పాలమూరు యూనివర్సిటీ అనుబంధం తో, రూసా వారి సౌజన్యంతో,తెలుగు విభాగం ఆధ్వర్యంలో "ప్రబంధ వాంగ్మయం సాహిత్యనుశీలనం" అనే అంశముపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహిస్తామని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.సదస్సుకు తెలుగు భాషా అభిమానులు, సాహితీవేత్తలు,అధ్యాపకులు ఉపాధ్యాయులు,అందరూ అధిక సంఖ్యలో సదస్సులో పాల్గొనాలని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## పొన్నకల్ లో విద్యుదాఘాతం తో గేదె మృతి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో మంగళవారం కొత్తపల్లి అంజన్న అనే రైతుకు చెందిన గేదె విద్యుత్ ప్రమాదంలో మృతి చెందింది. గేదె విలువ దాదాపు రూ. 90,000.ఉంటుందని రైతు ఆవేదన చెందారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం చెల్లించాలని రైతు, గ్రామస్తులు కోరారు.

## నేడు మున్సిపల్ ఉద్యోగ కార్మికుల జిల్లా సదస్సు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఉద్యోగ కార్మికుల కు రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26 వేలు వేతనాలు చెల్లించాలని కార్మికులకు నష్టం కలిగించే, నాలుగు లేబర్ కోడ్ లూ రద్దు చేయాలని ,మే 20 న జరిగే జాతీయ సమ్మేను విజయవంతం చేయాలని కోరుతూ ఈ రోజు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో జరుగు జిల్లా సదస్సు విజయవంతం చేయాని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మున్సిపల్ యూనియన్ నాయకులు హన్మంతు, సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు ఈ జరిగే సదస్సుకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ హాజరవుతారన్నారని మున్సిపల్ ఉద్యోగ కార్మికులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి,జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు, రామకృష్ణ ముదిరాజ్, తిమ్మప్ప గౌడ్,మధుసూదన్ గౌడ్,సత్యం, తిరుమల్, వీరేష్ గౌడ్, మూర్తి, రాజు రామకృష్ణ వీరేష్ అనిల్, నరసింహులు, చిన్న, శంకర్, కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మాజీ స్పోర్ట్స్ అథారిటీ (సాట్స్) చైర్మన్ ఆంజనేయ గౌడ్ జన్మదిన వేడుకలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మల్దకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ గౌడ్, వీరేష్ గౌడ్, ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు డాక్టర్ ఆంజనేయ గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ ముదిరాజ్, తిరుమల్, పుణ్యమూర్తి, మాల రాజు, రామకృష్ణ వీరేష్, సత్యం నాయుడు, అనిల్,తిమ్మప్ప గౌడ్, మోహన్ గౌడ్ రామకృష్ణ, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులను మంగళవారం మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో,కూలీల హాజరు పట్టికలను,పని జరుగుతున్న తీరును,నర్సరీలో మొక్కల పెంపకమును,ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపీడీఓ ఉపాధి కార్మికులతో మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎండాకాలంలో పనులు నిర్వహిస్తున్నందున ఉదయం సమయంలో పనులు పూర్తి చేసుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేసుకోవాలని, సరియైన విధంగా పనులు పూర్తిచేస్తే రోజుకు రూ.300వరకు వేతనం వస్తుందని, ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి పల్లెలో డంపింగ్ యార్డ్ తో అవస్థలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని దాసరి పల్లి గ్రామంలో మంగళవారం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. చెత్త కారణంగా దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయాని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఊరికి దూరంగా ఉండాల్సిన డంపింగ్ యార్డ్ ను పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో ఊరి పక్కనే ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆరోపించారు.

## ప్రమాదకరంగా మ్యాన్ హోల్స్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పాత బస్టాండ్ వద్ద మ్యాన్ హెూల్స్ తెరిచి ఉండడంతో ప్రమాదకరంగా మారాయని వాహనదారులు వాపోతున్నారు. పాత బస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తాకు వాహనాలపై వెళ్లే వారికి ఇక్కడ ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వెంటనే ఆర్&బి, మున్సిపల్, రవాణా శాఖలు సమన్వయంతో దృష్టి సారించి, ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మెరుగైన వైద్యం కోసమే సీఎం రిలీఫ్ ఫండ్

### - మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మెరుగైన వైద్యం కోసమే సిఎం రిలీఫ్ ఫండ్ అని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో కల్వకుర్తి మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన జనార్దన్‌కు మంజూరైన రూ 52 వేల రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,తో కలిసి మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ లబ్ధిదారునికి చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఎజాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు పట్టించుకోని అధికారులు



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్యాల గ్రామ శివారులో 42 ఎకరాల్లో నిర్మించిన మార్కెట్ యార్డ్‌లో మధ్యాహ్నం ఒంటిగంట అయిన ధాన్యం ఆరబోసే రేకుల షెడ్డులలో లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వము కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విద్యుత్ ఉత్పత్తి చేసి ,సరిపోకపోతే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తూ ఉంది. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ను అదా చేయవలసింది పోయి వృధా చేస్తున్నారని మార్కెట్ కు ధాన్యాన్ని తీసుకొని వచ్చిన రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్కపంటలకు సరైన సమయానికి కరెంటు అందక పంటలు ఎండుతున్నాయి అన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మోహన్ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని అన్ని రికార్డులను పరిశీలించి.పెండింగ్‌లో ఉన్న" భూభారతి' 'రేషన్ కార్డ్స్,ఫైళ్లను త్వరగా పూర్తిచేయాలని, తహసిల్దార్ శ్రీనివాస్, డిటి సువర్ణలను ఆదేశించారు. తహసిల్దార్ శ్రీనివాస్ పనితీరుపై అదనపు కలెక్టర్ మోహన్ రావు సంతృప్తి వ్యక్తం చేశారు.

# భూభారతి చట్టంపై క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి

### - ఏప్రిల్ 17 నుండి రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించండి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో కలెక్టరేట్ సూపరింటెండెంట్ లతో భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించడం పై సమీక్ష నిర్వహించారు. భూ భారతి చట్టం-2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టం పై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టం- 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు సంబంధిత భూమి సర్వే చేసే మ్యాప్ తయారు చేయడం జరుగుతుంది. తహసిల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యుటేషన్ కొరకు తిరగటం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు. అదేవిధంగా ప్రతి రిజిస్ట్రేషన్ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకంలో హద్దులతో కూడిన చిత్రపటం ఉంటుందని, భూదాన్ యూనిక్ గుర్తింపు నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ధరణిలో పెండింగ్ ఉన్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చట్టంలో వెసులుబాటు కల్పించారని తెలియజేశారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూ సమస్యల పరిష్కారానికి రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** గ్రామాలలో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ మరియు నాగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని, రైతులు వారు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ కృష్ణయ్య, మార్కెట్ అధికారులు, మరియు పిఎసిఎస్ రవీందర్ రెడ్డి, కిషోర్, లక్ష్మీకాంత్ రెడ్డి, కోన రాజశేఖర్, వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి,నాగరం గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను వరి తగతిన పూర్తి చేయాలి

### - పంచాయతీ రాజ్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు మంగళవారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హైదరాబాదులోని తన ఎమ్మెల్యే నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,పెండింగ్ వర్క్స్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలోనీ రోడ్లు, పెండింగ్ పనులపై చర్చించి పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలనీ సూచించారు. అధికారులందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అతిథిగా విచ్చేసి ప్రారంభించారు .అంతకుముందు అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత యువత డ్రగ్స్ కు మద్యానికి బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్రావు, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి మాజీ సర్పంచి బాలునాయక్, కృష్ణయ్య యాదవ్, సతీష్ రెడ్డి, అశోకు రెడ్డి, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, శంకర్ బాలస్వామి, బింగి పర్వతాల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట, తెల్కపల్లి
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757